క్లుప్తంగా

ఘనంగా పెన్షనర్స్ డే

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డు ఉద్యోగులు సంఘం చీరాల యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాపరాజుతోటలోని ఎస్‌జె రంగనాయకులు బాపనమ్మ కళ్యాణ మండపంలో పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్‌పి శాస్త్రి హాజరై మాట్లాడారు. వివిధ రంగాల్లో పనిచేసిన రిటైర్డు అయిన ఉద్యోగులకు సమాజంలో ఎంతో విలువ ఉంటుందన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘం అహర్నిశలు పనిచేస్తుందన్నారు. సంఘ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కె.ఆల్ఫ్రెడ్, బాపట్ల జిల్లా సంఘ అధ్యక్షుడు కోడూరి ఏకాంబరేశ్వరబాబులు హాజరై మాట్లాడారు. అనంతరం రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు నాగరాజు, నారాయణరావు, వైవీ నరసింహారావు, దామర్ల బాపయ్య, జి.శివకుమార్, గోర్పుని శివప్రసాద్, ఎంవీ రామారావు, సిద్దయ్య, వీరబ్రహ్మం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి



డ్రోన్‌ను పరిశీలిస్తున్న అధికారులు, గ్రామస్తులు

కారంచేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు, రైతులకు అందించే సంక్షేమ పథకాలు, రాయితీలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని యర్రంవారిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, పీఆర్ జేఈ రామచంద్రుడు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళపై దాడి విషయమై కేసు

మార్టూరు: చిన్నపాటి వివాదం నేపథ్యంలో మహిళపై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటనపై మార్టూరు పోలీసు స్టేషన్‌లో మంగళవారం రాత్రి కేసు నమోదైంది. ఎస్సై ఎం శ్రీనివాసరావు వివరాల మేరకు.. ద్రోణాదులకు చెందిన మాచవరపు వెంకటరత్నం అనే మహిళకు అదే గ్రామానికి చెందిన ద్రోణాదుల శ్రీనివాసరావు అనే వ్యక్తికి మధ్య గేదెకు కట్టిన తాడు విషయమై ఈనెల 15వ తేదీ వివాదం జరిగింది. ఈ క్రమంలో మాటమాట పెరిగి వెంకటరత్నాన్ని శ్రీనివాసరావు కర్రతో దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం రాత్రి బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విజేతలకు బహుమతుల పంపిణీ



బహుమతులు పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జే.పంగులూరు: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏపీ శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో జై భీమ్, వైఎస్సార్ ట్రోఫీ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మొదటి బహుమతిగా రూ.50 వేలు నగదు, ట్రోఫీ అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, అద్దంకి నాయకులు, పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

రైతుకు దన్నుగా ప్రయోగశాలలు

- వేటపాలెంలో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్
- రూ. 1.34 కోట్లతో నూతనంగా నిర్మించిన ల్యాబ్
- ఒకే చోట వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖలకు సంబంధించిన పరీక్షలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



నూతనంగా నిర్మించిన వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

వేటపాలెం: విత్తనం బాగుంటే పంటంతా బాగుంటుంది. నేల స్వభావాన్ని బట్టి మంచి విత్తనాన్ని ఎంపిక చేసుకొని పంటలు సాగు చేస్తే నష్టం అనే మాట ఉండదనేది వ్యవసాయ శాస్త్రవేత్తల అభిప్రాయం. కాని కొందరు అమాయక రైతులను ఆసరాగా చేసుకొని ప్రైవేటు విత్తన కంపెనీలు, ఎరువుల కంపెనీలు రైతులను నిలువునా ముంచి మోసం చేస్తున్నారు. ఈపరిస్థితుల్లో నుంచి రైతుల బాధలను, కష్టాలను గట్టెక్కించేందుకు అన్ని పరీక్షలను చేసి ఏ భూమిలో ఏ పంట వేయాలి, ఎంత మోతాదు ఎరువులు వేయాలని చెప్పే కేంద్రాన్ని ఏర్పాటు చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. అదే వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్. అంతే కాదు రైతులు తెచ్చుకున్న విత్తనాలు నకిలీవో మంచివో అని తెలుసుకునేందుకు కూడా ఈప్రయోగశాల ఉపయోగపడనుంది.

ఒకప్పుడు జిల్లా కేంద్రానికి.. నేడు నియోజకవర్గంలోనే

సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి అని నిరూపించుకొంది. గత ప్రభుత్వంలో వ్యవసాయశాఖ, పశు సంవర్ధ, మత్స్యశాలకు సంబంధించిన ఎటువంటి పరీక్షలు చేయించుకోవాలన్నా జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. అయితే ప్రతి నియోజకవర్గ పరిధిలో సీఎం జగన్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి రైతు పక్షపాతి అని నిరూపించుకొన్నారు. చీరాల నియోజవర్గ పరిధిలో వేటపాలెం మండలంలో రూ.1. 37 కోట్లు నిధులతో నూతనంగా వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ అత్యాధునిక ప్రయోగశాలలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖలకు సంబంధించిన అన్ని పరీక్షలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక వ్యవసాయ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఆరు ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు.

ప్రయోగశాల ద్వారా అందించే సేవల వివరాలు..

వ్యవసాయ శాఖకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరీక్ష, రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయు ఉపకరణల నాణ్యత పరీక్ష, డీలర్లు అమ్మే విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరీక్షలు, రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నాణ్యత పరీక్షలు, భూసార పరీక్షలు చేస్తారు.

- పశు సంవర్ధక శాఖ ప్రయోగశాలల్లో పశువుల పేడ, నాసిక స్రావాలు నమూనా పరీక్షలు (ముక్కు నుంచి కారు), రక్తం, మూత్రం, కణజాల, చర్మ వ్యాధి, పొదుగు వ్యాధి నిర్ధారణ, యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ, బయో కెమికల్ అనాలసిస్ పరీక్షలు చేస్తారు.
- మత్స్యశాఖకు సంబంధించి ఆక్వా రొయ్యల ఫీడ్, రొయ్యల మందులు, నీటి నాణ్యత, రొయ్యలు, చేపలకు సంక్రమించే వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేస్తారు. ఈ ప్రయోగశాల్లో మూడు శాఖల నిపుణులైన ల్యాబ్ టెక్నిషియన్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. ఇప్పటివరకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో 129 పరీక్షలు చేశారు.



ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న సిబ్బంది



ప్రయోగశాలల్లో పశుసంవర్ధక శాఖ టెస్టింగ్ పరికరాలు

ఆక్వా రైతులకు ఉపయోగం..



వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వలన రైతులకు అన్ని విధాల ఉపయోగపడతాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల్లో ఇది కూడా గొప్పది. దీని వలన రైతులు మోసపోకుండా ఉంటారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 129 పరీక్షలు చేశాం. ప్రధానంగా నీటి నాణ్యత, మట్టి నాణ్యత పరీక్షలతో పాటు బ్యాక్టీరియా (విబ్రియో) పరీక్షలు చేశాం. రైతులు టెస్టింగ్ ల్యాబ్‌ను ఉపయోగించుకోవాలి.

– క్రిష్ణకిషోర్, మత్స్యశాఖ ఏడీ

జగనన్న పాలనలోనే అందరికీ మేలు

- ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న టీటీడీ మాజీ చైర్మన్ వైవీ, ఎంపీ సురేష్



కేక్ కట్‌చేస్తున్న వైవీ సుబ్బారెడ్డి

అద్దంకి రూరల్: అందరికీ మేలు జరిగేది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక కూకట్ల కన్వెన్షన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీటీడీ మాజీ చైర్మన్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి ఎంపీతో కలిసి క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు కృపతో, ప్రజల ఆశీస్సులతో మళ్లీ జగనన్న సీఎం అవుతారన్నారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పాణెం హనిమిరెడ్డి, పాస్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం తగదు



ఎత్తిపోతల పథకం కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

- ఎమ్మెల్యే కరణం

చీరాల టౌన్: గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశించారు. మంగళవారం మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఎత్తిపోతల పథకం కాలువకు మరమ్మతులు చేయాలని, గ్రామంలో జరుగుతున్న పలు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు అందించారు. త్వరగా సమస్యలను పరిష్కరించి గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బలరాం ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పద్మిని, పార్టీ నాయకులు డి.శ్రీకృష్ణ, శ్రీనివాసరావు, బాబూరావు తదితరులు ఉన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ఉపయోగాలు



పర్చూరులో వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో వెంకటరామయ్య

పర్చూరు (చినగంజాం)/కారంచేడు: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పర్చూరు ఎంఈవో పీ వెంకటరామయ్య అన్నారు. మంగళవారం స్థానిక వైఆర్ హైస్కూల్‌లో మండలస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శనను ఎంఈవో వెంకటరామయ్య ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. ప్రదర్శనలో 25 ప్రయోగాలు ప్రదర్శించారు. పోటీలలో మూడు ప్రదర్శనలు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్థానిక వైఆర్ హైస్కూల్ హెచ్ఎం, నోడల్ హెచ్ఎం ఈదర రాజశేఖర్, మండల నోడల్ అధికారి జీ శ్రీహరినాథరావు, కాంప్లెక్స్ కార్యదర్శి జీ శివయ్య హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- కారంచేడు మండలం స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈవో ఎంపీ సత్యన్నారాయణ సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. మండలంలోని కుంకలమర్రు, యర్రంవారిపాలెం, కొడవలివారిపాలెం, స్వర్ణ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎంవీ సుబ్బారావు, క్రిష్టఫర్, సుబ్బారావు, నరసింహారావు, వీరమస్తాన్, మురళీ, నీరజ, శివకోటేశ్వరమ్మ, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలని ఎంఈవో–1 పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ప్రదర్శనలో 30 ప్రాజెక్టులు వివిధ పాఠశాలల నుంచి వచ్చాయి. మూడు కేటగిరిలలో జిల్లా ప్రదర్శనకు ఎంపిక చేయగా, న్యాయనిర్ణేతలుగా వలివేటి మురళీకృష్ణ వ్యవహరించారు. విజేతలకు ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఆర్.శ్రీనివాసులు సైన్స్ కో–ఆర్డినేటర్ భానుచంద్రమూర్తి, చీరాల కృష్ణమూర్తి, మీర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

జే.పంగులూరు/బల్లికురవ: పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయిలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో, మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. మొత్తం 14 ప్రయోగాలు ప్రదర్శనకు ఉంచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాయిణి ప్రమీళ, మండల విద్యాశాఖాధికారి జి వీరాంజనేయులు, హెచ్ఎం రమాదేవి, మండల సైన్స్ ఆఫీసర్ రావి శ్రీనివాసరావు, బండారు పల్లి రమేష్‌బాబు, కే స్వర్ణలత, విద్యాదాత వీ వీరనారాయణ, శ్రీ గిరి శ్రీనివాసరావు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

- బల్లికురవ మండలం కొప్పరపాడు జెడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఇందులో మండలంలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో పీ. రమేష్, హెచ్ఎం శ్రీనివాసరావు, డి.స్వర్ణలత పాల్గొన్నారు.



కొప్పరపాడులో సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న విద్యార్థినులు



స్వర్ణలో విజేతలకు బహుమతులు ఇస్తున్న ఎంఈవో



చీరాలలో సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



పంగులూరులో వ్యవసాయానికి సహకరించే ఆకర్షణ యంత్రం తయారు చేసిన ఉదయలక్ష్మి

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం



పంగులూరులో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న వైద్యులు

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

చీరాల/చీరాల అర్బన్: పట్టణంలోని జయంతిపేట సచివాలయం సిబ్బంది, వలంటీర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత, కె.యానాదిరావు, పార్టీ నాయకులు ఎస్.అనిల్, చిలుకోటి శ్రీనివాసరావు, మున్సిపల్ డీఈ ఐసయ్య, ఏఈలు పాల్గొన్నారు. చీరాల విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఏపీ ఎస్సీ, బీసీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీరాల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.జాన్ థామస్, ఏపీ సీపీడీసీఎల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.రఘుబాబు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా రీజనల్ సెక్రటరీ కె.ఆనందరావు, డివిజన్ సెక్రటరీ జె.కళ్యాణ్‌రామ్, డివిజన్ ప్రెసిడెంట్ వి.విజయకుమార్, డివిజన్ కార్యవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

జే.పంగులూరు: మండలంలోని స్థానిక పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివచెన్నయ్య, డాక్టర్ బాలరాజేశ్వరి, ఆయుర్వేద వైద్యులు కృష్ణకుమార్ క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ అనూరాధ, సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ లోకరక్షకుడు ఏసు క్రీస్తు పుట్టిన రోజు పురస్కరించుకొని ప్రపంచంలోని అన్ని దేశాలు క్రిస్మస్ పండుగ చేసుకుంటారన్నారు. ఏసు క్రీస్తు మార్గాం సన్మార్గం అని అన్నారు. సతీష్ కుమార్ దేవుని వాక్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, సచివాలయ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఈవో

సంతమాగులూరు (అద్దంకి రూరల్): విభిన్న ప్రతిభావంతుల పట్ల జాలి చూపించకుండా వారికి అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని సంతమాగులూరు ఎంఈవో వీ కోటేశ్వరరావున్నారు. మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఎంఈవో ఆధ్వర్యంలో నిర్వహించారు. భవిత కేంద్రాల్లో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలన్నారు. ముగ్గురు దివ్యాంగులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనురాధ, ఫిజియోథెరపిస్టు ఇందిరా ప్రియదర్శిని, ఐఈఆర్‌టీలు ఫిలిప్స్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల్లో పోషక విలువలు



ఏటీఎం మోడల్‌లో పండించిన పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది



నూతలపాడులో మిరపను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా పంటలు పండించటం వల్ల పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందవచ్చని మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని ఏల్చూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలపై విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈయాత్రలో భాగంగా డీ. మహాలక్ష్మి 20 సెంట్ల విస్తీర్ణంలో 20 రకాల పంటలను సాగుచేసిన ఏటీఎం మోడల్‌ను సందర్శించారు. మోడల్ ద్వారా 20 సెంట్ల విస్తీర్ణంలో ఏడాది పాటు రూ.1.50 లక్షలు ఆదాయం పొందవచ్చని సమాఖ్య సభ్యురాలు తెలిపారు. ఎకరాకు రూ. 15 వేలు మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం డీ. మస్తాన్, డీఎల్‌ఎపీ జై మోహన్, సీసీ వెంకయ్య పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): మండలంలో ప్రకృతి వ్యవసాయంతో పండించే ఏటీఎం మోడల్స్, ఏ గ్రేడ్ మోడల్స్‌పై ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో పర్చూరు మండల మహిళా సమాఖ్య సభ్యులకు పర్చూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు వివరించారు. కొల్లావారిపాలెంలో సాగు చేసిన ఏటీఎం మోడల్‌ను అందులో 30 రకాల కూరగాయలు, ఆకుకూరలు, దుంప జాతి, పండ్లు జాతి, ధాన్యపు పంటలను వారికి చూపించి వివరించారు. కార్యక్రమంలో డీ నాగమ్మ, హెప్సిబా, అంజలి, సీసీలు పాల్గొన్నారు.

జగనన్న హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి



మత్స్యకారులకు పథకాల లబ్ధి బ్రోచర్ అందిస్తున్న నాయకులు

చీరాల టౌన్: జగనన్న హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యమైందని మండల పార్టీ అధ్యక్షుడు ఎ.అంకాళరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం మండలంలోని వాడరేవు గ్రామ పంచాయతీలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ మత్స్యకారులకు వేట నిషేధంలో ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు సాయం అందించడంతో పాటుగా తుఫానులు, విపత్కర సమయాల్లో గంగపుత్రుల సంక్షేమానికి ఆర్థిక చేయూత, పునరావాస కేంద్రాలు, సబ్సిడీపై వేట పరికరాలు అందించిందని చెప్పారు. తీర ప్రాంతం అభివద్ధికి షిపింగ్ హార్బర్ నిర్మాణం, వాడరేవు పిడుగురాళ్ల రోడ్డు నిర్మాణం పనులు కూడా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు ఎనలేని మేలు చేయడంతో పాటుగా రాష్ట్రాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చేసేందుకు అందరం సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం గ్రామంలో సంక్షేమ పథకాలు బ్రోచర్‌తో పాటుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎం సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్ బి.సాంబశివరావు, పార్టీ కార్యదర్శి శివపార్వతి, పార్టీ నాయకులు ఎరిపిల్లి రమణ, అక్కల శ్రీనివాసరెడ్డి, పిక్కి నారాయణ, సువార్త, రత్నారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు, రమేష్, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.